RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక




జైలు నుంచి జానీ మాస్టర్ రిలీజ్..
ఈనెల 6 నుండి 10వ తేది వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తున్నట్లుగా రంగారెడ్డి జిల్లా కోర్టు తెలిపింది..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 257 శుక్రవారం 4 అక్టోబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## హెచ్‌సీఏలో 20 కోట్ల ఫ్రాడ్

- అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు
- 2020 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు
- కాంగ్రెస్ నాయకుడికి దర్యాప్తు సంస్థ సమన్లు పంపడం ఇదే మొదటిసారి.
- నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఆర్ నమోదు

# ఎమ్మెల్యే అనర్హత వేటు..


# స్టే ఇచ్చేందుకు నిరాకరణ

- తెలంగాణ హైకోర్టు మరో కీలక నిర్ణయం
- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు డివిజన్ బెంచ్
- నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది
- నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది.
- తదుపరి వాదనలు 24న వింటామన్న కోర్టు



హైదరాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ - మిగతా 3లో



## మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ మోసం చేసింది

- పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం.. పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం
- పత్రికలో వచ్చిన కథనాన్ని ట్వీట్‌కు జత చేసిన కేటీఆర్
- అనుభవరాహిత్యం వల్లే ప్రభుత్వ ఆదాయం పడిపోతోందన్న కేటీఆర్
- సంపదను సృష్టించి పేదలకు పంచే తెలివి సీఎంకు లేకపోవడమే సమస్య అని వ్యాఖ్య

## గిరిజనులుగా పుట్టడమే తప్పా..?

## జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన...

2లో.







## రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు

- గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు , పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయి
- కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారు
- గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్

రాష్ట్రంలో ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా గురువారం కరీంనగర్ నియోజకవర్గంలో తహేర్ కొండాపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్వయంగా తాహేర్ కొండాపూర్ గ్రామంలో పలు నివాసాలకు వెళ్లి వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ నమోదు చేశారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యుల సంఖ్య గుర్తింపు ఫోటో తదితర వాటి వివరాలు సేకరణ - మిగతా 3లో

## కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది

# తప్పులు.. అప్పులే

- కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు
- తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని
- కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది
- సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా
- కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు
- పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు.




హైదరాబాద్

కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - మిగతా 3లో



## బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయి

- బీఆర్ఎస్, బీజేపీపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు..
- అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారు
- ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పు దారి పట్టిస్తోంది
- సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు



## ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారు

- సుప్రీం కోర్టుకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు
- సుప్రీంకోర్టు తీర్పును సీఎం స్వాగతించారన్న మంద కృష్ణ
- తీర్పును అమలు చేయడంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్య
- ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చెప్పిందన్న మంద కృష్ణ

# గిరిజనులుగా పుట్టడమే తప్పా..?

# జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన

**- ప్రభుత్వాలు మారిన పట్టించుకోని సమస్య తీరింది - రోడ్డు లేక ఇబ్బందులు పడ్డ గిరిజనులకు రోడ్డు సాంక్షన్ అయ్యింది**

**- ఏరియాలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క - జర్నలిస్ట్ వార్త దినపత్రిక గిరిజనుల కృతజ్ఞతలు**




పర్వతగిరి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త):

జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన లభించింది. గిరిజనులకు రోడ్డు సౌకర్యం లేక సంవత్సరాల తరబడి ఇబ్బందులు పడుతున్నారనే శీర్షిక బుధవారం ప్రచురితమయ్యింది.
గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ (సీతక్క) పర్వతగిరి మండల పరిధిలో పనులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పర్వతగిరి మండలం బురుగుమడ్ల నుండి నెక్కొండ మండలం గొట్లకొండ మీదుగా మంగ్య తండా వరకు సరైన రహదారి లేక ఇబ్బందులు పడ్డ గిరిజనులకు రోడ్డు సాంక్షన్ అయ్యింది. సంవత్సరాల తరబడి రోడ్డు సమస్యతో ఇబ్బందులు పడిన వారికి మంత్రి శంకుస్థాపనతో ఉపశమనం కలిగింది. వర్ధన్నపేట, నర్సంపేట, పరకాల మూడు నియోజకవర్గాలకు సంబంధించి చివరి దశలో ఉన్న ఆ గ్రామాలు, తండాల పరిస్థితిపై ఎవరూ పట్టించుకున్న సందర్భం లేకపోయిందన్నారు. జర్నలిస్ట్ వార్త దినపత్రికను ఆశ్రయించగా వారు ప్రచురితం చేసిన మరుసటి రోజు రోడ్డు సాంక్షన్ కావడంతో తండావాసులు జర్నలిస్ట్ దినపత్రికకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిజానికి చెప్పాలంటే ప్రస్తుతం ఉన్న ప్రజల సమస్యలపై స్పందించి, ఇన్వెస్టిగేషన్ వార్తలు రాయడమే నిజమైన జర్నలిజం అనిపించుకుంటుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే అనునిత్యం ప్రజల సమస్యలపై ఖచ్చితమైన వార్త కథనాలను ప్రచురితం చేస్తూ, ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు.

బుధ వారం ప్రచురితమైన కథనం



## గిరిజనులుగా పుట్టడమే తప్పా..?

- పాలకులకు ఓట్ల అవసరం మాత్రమేనా..?
- గిరిజనుల సమస్యలతో ఏ మాత్రం పని ఉండదా..?
- ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి,
- సమస్యలు తీర్చేదిక్కు కనిపించడం లేకపాయే
- ఎవరికన్నా ఏదైనా జబ్బు చేసిందా అంతే సంగతులు
- అంబులెన్స్ రాలేని దుస్థితిలో తండా రోడ్లు
- అభివృద్ధికి నోచుకోని నూతన గ్రామ పంచాయతీ
- కనీసం లింకు రోడ్డు సౌకర్యం కల్పించని నాయకులు
- వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులకు తప్పని తిప్పలు
- పెన్షన్ కోసం వెళ్లేదారిలో అష్టకష్టాలు

**కల్వర్టులు నిర్మించాలి**

కల్లెడ నుండి గొట్లకొండకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద చెరువు మునుగుతుందని, కల్లెడ గ్రామస్తులు కల్వర్టులోని పైపులను తీసి పక్కన వేశారు. కల్లెడ నుండి గొట్లకొండ మీదుగా చింతలకుంట తండాకు రావాలంటే కల్వర్టును తొలగించడంతో కష్టంగా మారిందని బాధితులు వాపోతున్నారు. కల్వర్టు నిర్మిస్తే గొట్లకొండ దారి నుండి తండాకు ప్రయాణం సులువు మారుతుందని అంటున్నారు. గతంలో మండల అధికారులకు, రోడ్డు రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న నాథుడే లేకపాయె అంటున్నారు.

భూక్య మోహన్, గూగులోత్ రవి, గూగులోత్ గణేష్, గూగులోత్ తిత్రి, సపావత్ దత్రు, సపావత్ రంజిత్, సాపావట్ సజ్జన్, బానోత్ సురేందర్, బానోత్ వినోద్, సపావత్ హన్మ, గూగులోత్ భోజ్య, సపావత్ కమ్మల, సపావత్ జ్యోతి, భూక్యా రవి, బానోత్ వెంకన్న, బానోత్ కిషన్, యాకు భూక్య విమల, బానోత్ రజిత, గూగులోత్ కాంతి, భూక్యా బుజ్జి, గూగులోత్ గణేష్, గూగులోత్ వల్లి, బానోత్ అమ్మి, బానోత్ సునీత, బానోత్ సుందర్, భూక్యా రమేష్, అజ్మీరా జారామ్, అజ్మీరా కామలమ్మ, అజ్మీరా నిల, బానోత్ శారదా, ధరవత్ నర్సు, గూగులోత్ నేహ్రు, గూగులోత్ రమేష్, సపావత్ లక్ష్మి, సపావత్ శాంతి, సపావత్ కంసాలి, సపావత్ హచ్చు, గూగులోత్ గోపి, గూగులోత్ రమేష్, గూగులోత్ బాలు, సంతోష్, నితిన్, రమేష్, దేవేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి, అక్టోబర్ 1,(జర్నలిస్ట్ వార్త):

పర్వతగిరిమండలం బురుగుమడ్ల నుండి నెక్కొండ మండలం గొట్లకొండ పంచాయతీ మీదుగా మంగ్య తండా వరకు సరైన రహదారి లేకపోవడం విశేషం. ప్రతీరోజు మట్టి దారిలో గిరిజనులంతా అవస్థలు పడుతున్నారు. మట్టి రోడ్డు కావడంతో పట్టించుకునే నాథుడు లేక గుంతలమయంగా తయారైంది. స్థానిక నేతలు, అధికారులకైన మట్టి రోడ్డుని పట్టించుకున్న పాపాన పోలేదని బాధితులు వాపోతున్నారు. రెండు మండలాలు, నాలుగు తండాలకు చెందిన ప్రజలు నిత్యం ఇదే మట్టిదారి గుండా బురుగుమడ్ల, రెడ్లవాడ మధ్య గిరిజనులు ప్రయాణిస్తుంటారు. వర్షాకాలంలో అయితే ఈ రోడ్డుపై ప్రయాణం నరకమేనని చెబుతున్నారు. మోకాలు లోతు గుంతలు, అడుగు తీసి వేసేలోపే జరున జారిపడేలా బురద దర్శనమిస్తుంది. అటువైపు ప్రయాణికులకు ఆ రోడ్డు పరిస్థితి నరకయాతనగా మారిందంటున్నారు. చిన్నపాటి వర్షానికి బురదమయం కావడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి, తండాలు గ్రామపంచాయతీలుగా మారినా సౌకర్యాల కల్పనపై పట్టింపు కరువైంది. చినుకు పడితే చిత్తడిగా మారే రోడ్లపైనే బయట ప్రాంతాలకు, పొలాల వద్దకు పడుతూ లేస్తూ వెళ్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాల మీదకు వస్తే అంబులెన్స్ సైతం రాలేని దుస్థితి దాపురించింది. పిల్లలు చదువుకోవడానికి పక్క గ్రామాలకు వెళ్లాలంటే, వెళ్లలేని పరిస్థితి చోటు చేసుకుంది. ఈ సమస్య 3 నియోజకవర్గాలకు మూలన ఉన్న గిరిజన తండాలకు పరిస్థితిగా వారు చెబుతున్నారు.నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ నియోజకవర్గాలకు మూలన ఉన్న తండాలను పట్టించుకునే ఎమ్మెల్యే లేదని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం వచ్చి, వెళ్లిన నాయకులు మళ్లీ కనిపించే దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులుగా పుట్టి, తండాలలో జీవించడం వారు చేసుకున్న పాపం అంటూ ప్రశ్నిస్తున్నారు. కనీసం రోడ్డు సౌకర్యం కల్పించలేని పరిస్థితిలో నాయకులు ఉండడం దారుణమని వారు భావిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులకు ఓట్లు మాత్రమే అవసరమా..? వారిని ఆదరించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు అవసరమే లేదా అంటూ ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఆ రోడ్డు పరిస్థితి బాగోలేక విద్యార్థులు బడికి వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. పెన్షన్ కోసం వెళ్లాలంటే వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తప్పని తిప్పలగా ఆ సమస్యని చాలా కాలంగా భరిస్తున్నామని చెబుతున్నారు.

**ఆ రోడ్డుపై ప్రయాణం కష్టంగా ఉంది : గూగులోత్ నెహ్రు**

మట్టి రోడ్డు కావడంతో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి, ప్రయాణం చేయాలంటే కష్టంగా ఉందని ఆ ప్రాంతానికి చెందిన గూగులోత్ నెహ్రు ఆరోపించారు. భారీ గుంతలు ఏర్పడి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగాయని చెప్పారు. వర్షాకాలం బురుగుమడ్ల నుంచి చింతకుంట తండా, అజ్మీర మంగ్యా తండా మీదుగా రెడ్లవాడ వెళ్లాలంటే నరకం చూస్తున్నామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకుని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

**వర్షాలు పడితే చాలు ఇక నరకమే : భూక్య మోహన్**

ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు సమస్య తీరడం లేదని భూక్య మోహన్ అన్నారు. గత 75 సంవత్సరాలుగా మట్టి రోడ్డులోనే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వర్షాకాలం వస్తే చాలు ఇక నరకమే అంటున్నారు. కాలుతీసి కాలువేయడం అతి కష్టంగా మారిందని ఆవేదనకు గురయ్యారు. ఇట్టి విషయమై వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని చెబుతున్నారు. ఇప్పటికైనా వారి ఆవేదనకు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్ట్ వార్త పత్రికకు కృతజ్ఞతలు

**అజ్మీర చింతకుంట తండా వాసులు విజేందర్**



పర్వతగిరి మండలం బూరుగుమడ్ల గ్రామం అజ్మీర చింతకుంట తండా వాసులు విజేందర్ మాట్లాడుతూ చాలాకాలంగా అటువైపుగా వెళ్లే గ్రామాలు, తండాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. అలాంటి సమస్య పరిష్కారం కావడం లేదని సమాచారం ఇవ్వగానే జర్నలిస్ట్ వార్త రిపోర్టర్ స్పందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రిపోర్టర్ వారి ప్రాంతంలో రోడ్డు సమస్యపై పూర్తి సమాచారం సేకరించారు. మరిసటి రోజు వార్తను ప్రచురితం చేసి, రోడ్డు పనులు సాంక్షన్ కావడానికి కృషిచేసిన జర్నలిస్ట్ వార్త దినపత్రికకు, యాజమాన్యానికి, రిపోర్టర్లకు ఆ ఏరియా ప్రజల తరఫున వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, మాజీ సర్పంచ్ గుగులోత్ సోమ్లా నాయక్ కూతురు శివాని అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వారి పార్థివా దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎండి నయీమ్, రాజబాబు, ఎండి అష్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు

### - పంపిణీ చేసిన మంత్రి కొండ సురేఖ



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): మత్స్యకార కుటుంబాలలో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 100 శాతం పై రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించి, వరంగల్ పట్టణంలోని ఉర్సు రంగ సముద్రం చెరువులో చేపలను వదిలారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ ఒక వరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణంలో జరగాలని సూచించారు. ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలు సిరులు కురవాలని ఆకాంక్షించారు. చేపలను పంపిణీ చేయడమే కాకుండా ఆ చేపలను పట్టుకునేందుకు మత్స్యకారులకు వలలు తెప్పలు, ఇవ్వడంతోపాటు చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు వాటిని విక్రయించేందుకు ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్రం ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్య సంపదపై దృష్టి సారించగా, కేంద్ర ప్రభుత్వం కూడా మత్స్య సంపద పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద పలు రకాలుగా మత్స్య సంపద పెంపొందించేందుకు ఎస్సీ ఎస్టీ, జనరల్, సామాజిక వర్గాలకు రాయితీపై ప్రోత్సాహకాలను అందజేస్తుందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. రంగసముద్రంలో ఉన్న గుర్రపు డెక్క, పిచ్చి చెట్లను తొలగించి చెరువును శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**

2024- 25 సంవత్సరానికి జిల్లాలోని 707 చెరువులు మరి ఒక రిజర్వాయర్లలో 194.127 లక్షల చేప పిల్లలు 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసి నెల రోజుల్లోగా 100 శాతం పంపిణీ చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరంగల్ పట్టణంలోని రంగసముద్రం చెరువులో 50 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులో ఉచితంగా సరఫరా చేయడంలో భాగంగా నిబంధనల మేరకు 50 శాతం చేప పిల్లలను పంపిణీ చేశామని, అందులో 10 వేలు బొచ్చే రకం, 12500 రోహురకం, 2500 మెరిగే రకం మొత్తం 25 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. ఉర్సు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 79 మంది సభ్యులు ఉన్నారని, గత సంవత్సరం 40 టన్నుల చేపల దిగుబడి రాగా సంఘానికి 20 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. అదేవిధంగా 100 శాతం సబ్సిడీపై నాలుగు చెరువులలో 12.14 లక్షల రొయ్య పిల్లలను పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, సంబంధిత అధికారులు మత్స్య సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా

# డిజిటల్ కార్డుల అందజేత

**- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**- పైలెట్ ప్రాజెక్ట్ సర్వేను దేశాయిపేటలో ప్రారంభించిన మంత్రి**
**- కుటుంబాల సమగ్ర సమాచారంతో కార్డు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడి**







వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి 12వ, డివిజన్ దేశాయిపేటలో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు అందులో భాగంగా 200 వందల యూనిట్లలోపు ఉచిత విద్యుత్ తో పాటు 500 లకే గ్యాస్ సిలిండర్లను అందజేయడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 నుండి 10 లక్షల పెంచడం, రైతులకు రుణమాఫీ చేయడం, ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్ గా కార్డులు అందజేయాలని సంకల్పించారు. సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్డును రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా సర్వే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అందుకుగాను వరంగల్ లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని దేశాయిపేటలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం, ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందని, ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కోనడం జరుగుతుందని తెలిపారు. గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా మహిళలకు భరోసా అందించడానికి వారిని యజమానులుగా పేర్కొనడం జరుగుతుందని, అదే పంథా ను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు
ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా సర్వే చేపట్టడానికి జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహింప చేస్తారని ఇందులో ఏమైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయడానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోవడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్ట్ సర్వే నిర్వహణకు డివిజన్ నుండి డేటా పంపించిన క్రమంలో 150 గృహాలను సర్వే చేయడానికి ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని పైలెట్ ప్రాజెక్ట్ అనంతరం అన్ని గృహాల్లో సర్వే నిర్వహించి డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేస్తామని డిజిటల్ కార్డులు ఇప్పిస్తామని, ప్రజల వద్దకు వచ్చే మధ్య దళారులను నమ్మవద్దని, సర్వే నిర్వహణ కార్డుల అందజేత నిష్పక్షపాతంగా పారదర్శకం గా జరుగుతుందని ఇట్టి అద్భుతమైన ప్రాజెక్టుకు రూపు కల్పన చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, వాటికి నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూమ్ లకు మరమత్తులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పుడు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్య వైద్యం అభివృద్ధి సంక్షేమమే ఎజెండా గా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు

మేయర్ శ్రీమతి గుండు సుధారాణిమాట్లాడుతూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేయడాన్ని. ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషదాయకమని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీల్లో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ను అందజేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత ఆధార్ కార్డు మాదిరిగా కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందజేయడం అందులో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడం తో పాటు అవసరార్డులు వ్యక్తిగత కార్డు లు కూడా పొందవచ్చని వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో 12, 38 డివిజన్ లను పైలెట్ గా ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ

దారిద్ర్య రేఖకు దిగువ (బిపిఎల్) దారిద్ర్య రేఖకు ఎగువ (ఏపిఎల్) తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి పైలెట్ గా 12వ డివిజన్ ను ఎంచుకోవడం జరిగిందని, ఈనెల 3 నుండి 7 వరకు సర్వే కొనసాగుతుందని, ఇక్కడ సుమారుగా 3 వేల కుటుంబాలు ఉన్నాయని అందులో నుండి 150 ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని , ఇందులో మరణించిన వారు ఉంటే వారి సమాచారాన్ని తొలగించడం కొత్తగా ఎవరైనా చేరితే సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ, డిజిటల్ కార్డు పై నగర ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ఫురా?న్ టిపిఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ తహసీల్దార్ ఇక్బాల్ టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే..

-మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు.

**హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఏం చేశారు**

అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని. విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**వారి ఫామ్‌హౌస్‌లను కాపాడుకుంటున్నారు..**

“మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క



తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి..” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందిస్తాం..**

“ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకుపోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్పా. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరు” అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

**బావ, బామర్దుల అక్రమాలు బయటకు తీస్తాం**

బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్న కారు పార్టీ నేతల బాగోతాలను బయటపెట్టారు. జన్వాడ, అజీజ్‌నగర్ ఫామ్‌హౌస్‌లు అక్రమ నిర్మాణాలు కాదా అంటూ ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి ఆస్తుల గురించి అందరికీ తెలుసని, ఎంపీ ఈటెల రాజేందర్‌కు పాత పార్టీ వాసన పోలేదన్నారు.మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడాన్ని తూర్పారబట్టారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ అభివృద్ధి విషయంలో అవసరమైతే అఖిలపక్షం ఏర్పాటు చేస్తామని మీరు రావాలని అన్నారు. చెరువు భూములను ప్లాట్లు చేసి అమ్ముకున్నది బీఆర్ఎస్ పార్టీ కాదా అంటూ ప్రశ్నించారు. ఆక్రమణలు తొలగిస్తే సంచులు ఎలా వస్తాయని, తీసుకున్నవారికే వాటి గురించి తెలియాలని కేటీఆర్‌కు చురకలు అంటించారు. సికింద్రాబాద్ సిక్ విలేజీ ప్రాంతంలోని హాకీ మైదానంలో కుటుంబ గుర్తింపు, డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, పేదలకు అన్యాయం జరిగిందంటూ బీఆర్ఎస్ నేతలు ఏడుస్తున్నారని అన్నారు.రాష్ట్రాన్ని దోచుకున్న నిధులు బీఆర్ఎస్ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయని, అందులో రూ.500 కోట్లు మూసీలో ముంపునకు గురైనవారికి పంచిపెట్టాలన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఆరోజు సూచనలు ఎందుకు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబిత కుమారుల ఫామ్‌హౌజ్‌లు కూల్చాలా వద్దా? మీరే చెప్పాలంటూ ప్రజలను ప్రశ్నించారు.మూసీ నదిని అడ్డుపెట్టుకుని ఫామ్‌హౌజ్‌లు కాపాడుకోవాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు ముఖ్యమంత్రి. హైదరాబాద్‌ను ఎలా కాపాడుకోవాలో ఆలోచించకుండానే పనులు చేస్తున్నామా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు తప్పించుకున్నా ఏదో ఒకరోజు మీ భరతం పడతామన్నారు. మూసీ పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలా? వద్దా? అనేది ప్రతిపక్షాలు చెప్పాలని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో కిరాయి మనుషులతో బావాబామ్మర్దులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు హడావిడి చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు రాష్ట్రానికి దోచుకున్న బీఆర్ఎస్ నేతలు, ఫామ్‌హౌజ్‌లు కాపాడుకోవడానికే హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని దుయ్యబట్టారు. మూసీ ఒడ్డున జీవచ్ఛవంలా బతుకుతున్నవారిని ఆదుకుంటుంటే.. అడ్డుపడతారా? అని దుయ్యబట్టారు.

# బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయి

**మెదక్** : బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. కవిత కోసం బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయని.. అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి కొండా సురేఖ.. బీఆర్ఎస్, బీజేపీలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.

**కొండా సురేఖ కామెంట్స్..**

‘గజ్వేల్ ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నమ్మకం ఉంది. మెదక్ ఎంపీ అభ్యర్థిగా బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్.. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంది. ఎంపీలుగా బీజేపీని గెలిపిస్తామని, కవితని వదిలిపెట్టాలని ముందే అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పు దారి పట్టిస్తోంది. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం ఇంతవరకు నియోజకవర్గంలో కానీ, అసెంబ్లీలో కానీ అడుగుపెట్టలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనేది ప్రశ్నగా ఉంది. కేసీఆర్ కనపడట్లేదు



అని పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వాలి. కేసీఆర్‌ను పక్కన పెట్టి.. ప్రజా సొమ్మును దోచుకొని.. ప్రజలలో బీఆర్ఎస్‌పై నమ్మకం పోయేలా చేసింది కేటీఆర్. మొన్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణం కేటీఆర్. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి కానీ అడ్డుపడితే ఊరుకునేది లేదు.’ అని అంటూ విపక్షాలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి.

**హామీలన్నీ అమలు చేస్తాం..: తుమ్మల**

తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీని పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు. మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టి ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారు.’ అని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు.

**రైతాంగానికి అండగా కాంగ్రెస్ సర్కార్: పొన్నం ప్రభాకర్**

‘రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేది నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా చిన్న, సన్నకారు రైతులకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం.’ అని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు భరోసా ఇచ్చారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు

-మొదటిపేజీ తరువాయి

చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు ,హెల్త్ కార్డు , పింఛను , ప్రభుత్వ పథకాలన్నీ ప్రామాణికం కానున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభించారని తెలిపారు.రాష్ట్రం మొత్తం 119 నియోజకవర్గాల్లో 288 చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం అయిందని,ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం కోసం ఒక గ్రామం , మున్సిపాలిటీ లో ఒక వార్డ్ పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారన్నారు. ఎంత మంది పౌరులున్న కుటుంబం పరంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పం తీసుకుందని తెలిపారు. ఇందులో కుటుంబ ఆస్తుల వివరాలు ఆర్థిక లావాదేవీలు అడగరన్నారు. కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఇంట్లో నలుగురు పిల్లలు ఉండి పెళ్ళిళ్ళు అయి వారికి పిల్లలున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇస్తారని,ఈ కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు ఎక్కడైనా తీసుకోవచ్చు అని తెలిపారు. డిజిటల్ గుర్తింపు కార్డు ఫ్యామిలీ పెద్దగా మహిళా పేరు మీదనే వస్తుందన్నారు. గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ,పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్



ప్రాంతాల్లో ఇప్పటికే ఈ డిజిటల్ కార్డులను అమలు చేస్తున్నారన్నారు.ఇప్పటికే అక్కడ మా అధికారులు అక్కడ పరిశీలించి అధ్యయనం చేశారని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసింది ఇప్పటికే లక్షా ,లక్షా 50 వేలు ,2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తైందన్నారు.2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు దసరా లోపు మాఫీ అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారన్నారు.గత ప్రభుత్వం లో లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతలుగా చేశారు..మేము ఒకేసారి పూర్తి చేశామన్నారు. అర్హత ఉండి ఎక్కడైనా రుణమాఫీ కాకపోతే అధికారులకు వివరాలు ఇవ్వాలన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావా లన్నారు. ఈ.కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో , ఎంపిడివో ,ఇతర అధికారులు,కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ మోసం చేసింది

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ సర్కార్ పరిపాలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. పరిపాలన అస్తవ్యస్తంగా మారడంతో పెట్టుబడులు ఆగిపోయాయి. దీంతో



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోయాయి. ఆదాయం కూడా పూర్తిగా పడిపోయింది. ఇక రాష్ట్ర ఖజానాకు తగ్గుతున్న ఆదాయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం.. పరిపాలన వైఫల్యానికి నిదర్శనం.. అనుభవ రాహిత్యంతోనే ఈ అనర్థం.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. సంపద సృష్టించి పేదలకు పంచే తెలివి.. సీఎం రేవంత్ రెడ్డికి లేకపోవడంతో అసలు సమస్య ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే ఈ దుస్థితి ఉంటే.. వచ్చే నాలుగేళ్లు కష్టకాలమే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గడ్డు పరిస్థితులను మరింత దిగజార్చే చేష్టలే తప్ప.. దిద్దుబాటు చర్యలు కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. తెలంగాణ ప్రగతి పథానికి పాతరేసిన పాపం.. మార్పు మార్పు అంటూ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ దుయ్యబట్టారు.

## ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారు

**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. అందరికంటే ముందే సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి... అమలు చేయడంలో మాత్రం ఎందుకు శ్రద్ధ చూపించడం లేదో అర్థం కావడం లేదన్నారు. సుప్రీం



కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేరీస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు.

సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని నిలదీశారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమలుకు వెనుకాడుతున్నారని ఆరోపించారు. జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 9న అన్ని జిల్లాల్లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతామన్నారు.

## ఎమ్మెల్యే అనర్హత వేటు.. స్టే ఇచ్చేందుకు నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారంనాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## మూసీ కూల్చివేతలకు బ్రేక్.. ఎందుకంటే

**హైదరాబాద్ :** మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయకపోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. కాగా.. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. %=దీ- ఖ% అని రాసి, ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై అని రాశారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు తెలిపారు. జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. జోనల్ పరిధిలో వరంగల్ కమిషనరేట్, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేశారు. ఈ డ్యూటీ మీట్ నందు పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయన్నారు. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన ఇద్దరి చోప్పున ఈ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి ప్రధమ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలకు ఎంపిక చేయబడుతుందన్నారు. ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవితో పాటు, జోనల్‌కు చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమాత విగ్రహాలకు విరాళం అందజేత

## - ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల పరిధిలో దుర్గామాత విగ్రహాల ప్రతిష్టాపనకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విరాళం సమర్పించారు. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ నాయక్ ఆధ్వర్యంలో తిర్మలాయపల్లి గ్రామంలో 17000, కొండూరు గ్రామంలో దుర్గామాత విగ్రహానికి 11000 మొత్తం 28000 వేల రూపాయల విరాళం కమిటీల సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వల్లాల సుధాకర్, ఇల్లంద మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, గ్రామ యువకులు శోభన్, సందీప్, రమేష్, కొండూరు గ్రామ నాయకులు కమిటీ చైర్మన్లు సత్తయ్య రావు మాజీ సర్పంచ్, కర్ర సరిత రవీందర్ రెడ్డి,కమిటీల సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరిగా కొలువుదీరిన అమ్మవారు

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు




పర్వతగిరి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలోని శ్రీ వేణుగోపాల స్వామి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు కొలువుదీరారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారు 9 అవతారాలలో దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులంతా దుర్గాదేవి నియమ నిబంధనలతో దీక్ష తీసుకొని, దుర్గాదేవిని తొమ్మిది రోజుల పాటు ఆరాధించే భవాని స్వాముల నడుమ అమ్మవారి కార్యక్రమాలలో పాల్పంచుకుంటామని అన్నారు. నిత్యం అమ్మవారికి పూజలు నిర్వహించి, తొమ్మిది రూపాలలో కనిపించే అమ్మవారి దర్శనం భక్తులకు కల్పిస్తూ ఉంటామని అన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో యూత్ సభ్యులతో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలి

## - తండాల్లో రోడ్డు పనులు ప్రారంభించాలి

## - ఏంసిపిఐ(యు)కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్



రాయపర్తి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని గురువారం ఏంసిపిఐ(యు) కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్ అన్నారు. రాయపర్తి మండలం జయరాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని సూక్యతండాకు రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం గుంతల మయంగా మారిన దారిలో తండాకి వెళ్లాలంటే కష్టంగా ఉందన్నారు. ఒక్కసారి చినుకు పడితే అంతే సంగతులు. దారంతా బురదమయంగ తయారై నడవడానికి సైతం కష్టపడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రోడ్డు వేస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే చెప్పారు. ఇట్టి విషయమై పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో చెప్పి 9 నెలలు దాటుతున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్డు వెయ్యకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి, జయరాం తండా నుంచి సూక్యతండ వరకు తక్షణమే రోడ్డు వేయాలని కోరారు. లేని యెడల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు పనులు ప్రారంభించాలని కోరుతూ ధర్నా చేస్తామని హెచ్చరించారు. వారి వెంట కాగిత వెంకన్న, బుర్కా యాకయ్య, గుగులొతు దేవుల, తానికొండ రంగారావు, లక్ పతి, కోటియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడింది
- ఏకకాలంలో రుణమాఫీ చేసి తీరింది
- అర్హులైన ప్రతీ రైతు గాబరా పడాల్సిన అవసరం లేదు
- రుణమాఫీ చేసి తీరుతాం
- కొంతమేర సాంకేతిక సమస్య ఏర్పడింది
- సవరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారు
- త్వరలోనే మిగతా రైతులందరికీ రుణమాఫీ అందుతుంది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలో అభివృద్ధి పనుల ప్రారంభించడానికి గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), ఎంపి కడియం కావ్య శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆధ్వర్యంలో పిఏసిఎస్ నూతన భవనం, 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులను ప్రారంభించారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు, కొంకపాక నుంచి జమాల్ పురం వయా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో రోడ్డు పనులు, జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు పనులు, పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2 కోట్ల రూపాయలు రోడ్డు పనులు, అనంతారం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో రోడ్డు పనులు, అనంతారం గ్రామం నుంచి లోహిత వరకు 1 కోటి 80 లక్షల రూపాయలతో వేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు.

### పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ

దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సహసోపేతమైన నిర్ణయం తీసుకుని, రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క తెలిపారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసిన సంగతి తెలిసిందే అన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేయడం ఇది మొదటిసారిగా వారు పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగిందన్నారు. ఆధార్ కార్డు తప్పులు, బ్యాంకు వివరాలు సరిగా లేనటువంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అర్హులైన రైతన్నలు రుణమాఫీ కార్యచరణ పై ఎలాంటి అనుమానాలకు గురికావద్దన్నారు. ఇది రైతు ప్రభుత్వం, రైతుల క్షేమం కోరే ప్రభుత్వమని చెప్పారు.

### వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్యమాట్లాడుతూ

రైతు సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. రైతు పక్షపాతిగా పనిచేస్తున్న ప్రభుత్వమని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతీ కుటుంబానికి త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి సమగ్ర ఆరోగ్య సమాచారం పొందుపర్చనున్నట్లు వివరించారు. మహిళా సంక్షేమనికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి మంజూరైందని, వెంటనే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కని కోరారు. పర్వతగిరి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను పర్వతగిరి బిడ్డనేని తాను పుట్టి పెరిగింది పర్వతగిరి లోనేనని గుర్తు చేస్తారు. పర్వతగిరి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుందని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేసి రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు. రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు లభ్యమయ్యే విధంగా ప్రస్తుతం గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపనకు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. వ్యవసాయంపై దృష్టి పెట్టి, అందుబాటులోకి వ్యవసాయ సదుపాయాల్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ

పంచాయతీ రాజ్ శాఖ నుంచి 12 కోట్ల రూపాయల నిధులు కేటాయించి, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉండి, రాష్ట్రంలో ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలను పేదలకు అందిస్తన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో పీహెచ్ సి ఆసుపత్రి ఉంది, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా 30 పడకల ఆసుపత్రి మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ కావ్య కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డపై పుట్టి ఇటీవల పారిస్ ఒలంపిక్ పరుగు పందెంలో 3వ, స్థానం సాధించి, రాష్ట్రానికే కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన జీవంజీ దీప్తికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కలంలోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులని చూడకుండా అగౌరవపరుస్తున్నారు. ప్రతిపక్ష నాయకులారా మరల ఇలాంటివి పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, జాయింట్ కలెక్టర్ సంధ్య రాణి, డిసిఓ నిరజ, సొసైటీ చైర్మన్లు గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్, వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, సొసైటీ డైరెక్టర్లు, జిల్లా, మండల నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ బాల్ ప్రపంచ కప్ లో సత్తా చాటిన బంజారా యువతి





రాయపర్తి, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పన్యానాయక్ తండా గ్రామానికి చెందిన ఆంగోత్ యాకు, మౌనికల కూతురు హోమ్ లెస్ ఫుట్బాల్ ప్రపంచకప్ లో భారతదేశం తరఫున సత్తా చాటింది. ఫుట్ బాల్ ఆటలో భారతదేశం తరఫున ఎంపికైన కావేరి వీరోచితమైన పోరాట పటిమను ప్రదర్శించింది. ఈ ఫుట్బాల్ ప్రపంచకప్ లో భారతదేశం ప్రపంచంలో 5వ, స్థానంలో నిలిచింది. సౌత్ కొరియా రాజధాని సీయోల్ లో 2024 హోమ్ లెస్ ఫుట్ బాల్ ప్రపంచ కప్ సెప్టెంబర్ 21 నుంచి 28 వరకు జరిగింది. ఈ ప్రపంచ కప్ లో అత్యుత్తమ ఆటను ప్రదర్శించి తొలిసారిగా తండాకు చేరుకుంది. ఈ సందర్భంగా క్రీడాకారిణి ఆంగోత్ కావేరిని తండా వాసులంతా ఘన స్వాగతం పలికారు. చిన్నప్పటినుంచి కావేరి గట్టి పట్టుదల కలిగి ఆటలలో చురుకుగా ఉండేదని తండా వాసులు గుర్తు చేశారు. మారుమూల నిరుపేద బంజారా కుటుంబంలో పుట్టిన కావేరి భారతదేశం తరపున ప్రపంచ కప్ లో ఆడటం చాలా గొప్ప విశేషమని కొనియాడారు. కిష్టాపురం ఎక్స్ రోడ్ దగ్గర ఆమెకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం పన్యానాయక్ తండా గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంతి రాజ్, మాజీ సర్పంచ్ భూక్యా వెంకట్రాం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తండావాసులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్ మాట్లాడుతూ కావేరి సాధించిన ఘనత యావత్ క్రీడా లోకానికి స్ఫూర్తి పాఠం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరు నాయక్, భూక్యా రవి, భూక్యా శ్రీను, ఆంగోత్ అనిల్ మీ, భూక్యా పాప, భూక్యా లక్పతి, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు










వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 2024 క్రోధి నామ సంవత్సర శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభింపబడ్డాయి. ఉదయం 4 గంటలకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోధకాలు, ఔషధులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన ఆనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ద్వాజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన అనంతరం అమ్మవారిని ఉదయం వృషభ వాహన సేవ మీద సాయంకాలం మృగవాహన సేవమీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడంవలన ధర్మశ్రద్ధ, మృగ వాహన సేవమీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్నివీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. బాలా త్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసూరీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్ధసిద్ధి కలుగుతుంది. గురువారం ఉభయ దాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బెంగుళూరు వాస్తవ్యులు దొడ్ల రామ్మూర్తి-లక్ష్మి దంపతులు, బాసాని విశ్వప్రకాశ్ - శోభ దంపతులు, బాసాని సాయి వీక్షిత్ రాజ్-డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, తోట కిరణ్ కుమార్ %-% కీర్తి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు దొంతుల కృష్ణా రెడ్డి %-% సుధా దంపతులకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం, మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభిచారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయని భద్రకాళి దేవాలయం కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ శేషుభారతి తెలిపారు.




# తంగాన్ని ఉప్పొంగించే వీరుడు కావాలా..

**తారక్ దేవర బ్లాక్ బస్టర్ ప్రోమో**

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌రోల్‌లో నటించిన చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహించిన దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన చాలా సెంటర్లలో బ్లాక్ బస్టర్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ బ్లాక్ బస్టర్ దేవర ప్రోమోను విడుదల చేశారు. జాన్వీకపూర్ హొయలుపోతూ.. అందాలు ఆరబోస్తూ తంగాన్ని ఉప్పొంగించే వీరుడు కావాలా.. అంటూ చెప్పే సంభాషణలతో షురూ అయింది ప్రోమో. సముద్రంలో దేవర గ్యాంగ్ చేస్తున్న సవారి, ఆయుధాల కోసం జరిగే పోరు, దేవర ఫ్యామిలీ ఎమోషనల్ సీన్లతో సాగుతున్న ప్రోమో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటించగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# ఆ టైమ్‌లోనే షారుఖ్ మూవీని రిజెక్ట్ చేశా



టాలీవుడ్ , కోలీవుడ్ రెండు ఇండస్ట్రీలలో కూడా ఏకకాలంలో స్టార్ హీరోయిన్గా కెరియర్ను కొనసాగించిన వారిలో బ్యూటిఫుల్ నటీమని నయనతార ఒకరు. ఈమెకు తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన క్రేజ్ ఉన్న సినిమాలలో అవకాశాలు దక్కుతున్న సమయం లోనే ఈమె తెలుగు సినిమాలలో నటించడం కంటే కూడా తమిళ సినిమాలలో నటించడానికి అత్యంత ఆసక్తిని చూపించింది.దానితో ఈమె తమిళ్ ఇంట్రెస్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టి అక్కడ అద్భుతమైన స్థాయి ఉన్న హీరోయిన్ స్థాయి కి చేరుకుంది. ఇప్పటికీ కూడా ఈమె తమిళ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్లలో ఒకరిగా కెరియర్ను కొనసాగిస్తుంది. ఈమె కొంత కాలం క్రితం షారుక్ ఖాన్ హీరోగా రూపొందిన జవాన్ సినిమాలో హీరోయిన్గా నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ మూవీబ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో ఈమెకు హిందీ సినీ పరిశ్రమలో కూడా సూపర్ క్రేజ్ లభించింది. ఇకపోతే జవాన్మూవీ కంటే ముందే షారుక్ హీరోగా రూపొందిన ఓ బ్లాక్ బస్టర్ సినిమాలో నయనతార కు హీరోయిన్గా అవకాశం వస్తే దానిని ఈ బ్యూటీ రిజెక్ట్ చేసిందట. మరి ఆ సినిమా ఏది ..? ఎందుకు రిజెక్ట్ చేసింది అనే వివరాలను తెలుసుకుందాం. కొన్ని సంవత్సరాల క్రితం షారుక్ ఖాన్ "ది చెన్నై ఎక్స్ ప్రెస్" అనే సినిమాలో హీరోగా నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే హీరోయిన్గా నటించింది. ఈ మూవీ లో హీరోయిన్ పాత్ర కోసం మొదట ఈ మూవీ బృందం నయనతార ను సంప్రదించిందట. ఇక ఈ సినిమా కథ మొత్తం విన్న నయన తార స్టోరీ సూపర్ గా ఉంది అని అందట.

# జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్



డ్యాన్సర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే రంగారెడ్డి కోర్టు జానీ మాస్టర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. తాజాగా జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నేషనల్ అవార్డు తీసుకునేందుకు కోర్టు ఈ మేరకు బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు జానీ మాస్టర్ బెయిల్‌పై నార్సింగి పోలీసులు రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో కౌంటర్ దాఖలు చేశారని తెలిసిందే. కొరియోగ్రాఫర్‌కి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కేసు విచారణ దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో కోర్టు విచారణను వాయిదా వేసింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగికంగా వేధించినట్లు ఆరోపణల్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# మరో సంచలన సినిమాతో వస్తున్న 'ది కశ్మీర్ ఫైల్స్' దర్శకుడు

'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాతో సంచలన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఈ కశ్మీర్ పండిట్‌ల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందుకోవడమే కాకుండా విమర్శల పాలు కూడా అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన మరో చిత్రం ది వాక్సిన్ వార్. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టార్ అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం చాలా రోజుల తర్వాత మరో సినిమాను ప్రకటించాడు వివేక్. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ది దిల్లీ ఫైల్స్'. 'ది బెంగాల్ ఛాప్టర్' అనేది ఉపశీర్షిక. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాపై నెటిజన్లు ప్రాపగండా మూవీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలక్షన్ ప్లాన్ అని కామెంట్లు చేస్తున్నాయి.

